www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 05 | ఫిబ్రవరి | 2025


## రాష్ట్ర ప్రభుత్వ తీరు ప్రశంసనీయం



-ఎస్సి వర్గీకరణకు ఆమోదం అభినందనీయం
-దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలి
-సిపిఐ నేత బాగం

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఎస్సి వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని మూడు దశాబ్దాల వర్గీకరణ సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలికిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎస్సి వర్గీకరణకు ఆమోదం తెలపడంతో పాటు తదనుగుణంగా మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సి వర్గీకరణకు సిపిఐ మొదటి నుంచి మద్దతుగా నిలిచిందని ఈ సందర్భంగా హేమంతరావు గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి సిపిఐ అభినందనలు తెలియజేస్తుందన్నారు. కుల గణనకు సంబంధించి

మిగతా 2లో..

● మాములుగా లేదుగా..

## అదరగొడుతున్న నజరానాలు..!

నోటిఫికేషన్‌కు ముందే వాగ్దానాల వర్షం



-ఆడపిల్ల పెళ్లికి పదివేలట..
రోడ్లు, డ్రైనేజీలు సరేసరి

-ఆశ్చర్యపరుస్తున్న పంచాయతీ ఆశావహుల వాగ్దానాలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఎన్నికల సందర్భంగా ప్రజలు అడిగినవి అడగనివి కలిపి హామీలు ఇస్తాం. నమ్మి గెలిస్తే హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తాం. ఓడిపోతే నమ్మి ఓటు వేయని ఓటర్లని తప్పిదం. ఒకవేళ నమ్మి ఓటేస్తే హామీలు అమలు చేయలేదని పదవిని వెనక్కు తీసుకుపోలేరుగా అని ఓ రాజకీయ నేతగా వ్యాఖ్యానించినట్లుగా గెలుపు, ఓటమి తర్వాత సంగతి గ్రామ పంచాయతీ సర్పంచుల ఆశావాహులు మాత్రం ఇది అది అని తేడా లేకుండా వాగ్దానాల వర్షం కురిపిస్తున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలను మించి వాగ్దానాలు చేస్తున్నారు. సాధారణ ఎన్నికలను తలపిస్తూ గ్రామాలకు వర్గాల వారీగా ఏమి చేస్తామో ప్రకటిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి మూడవ వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని పరోక్షంగా వెల్లడించిన నేపథ్యంలో ఆశావాహులు గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. నిన్న మొన్నటి వరకు రిజర్వేషన్ల గురించి చర్చించిన వారు సైతం సానుకూల రిజర్వేషనే వస్తుందని భావించి ఇల్లు ఇల్లు తిరుగుతూ వాగ్దానాలు

మిగతా 2లో..

పోటీ పరీక్షల్లో

## ప్రతిభను చాటాలి

-మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి
-ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు బాగం హేమంతరావు
-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలని, సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని ఇటువంటి పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు బాగం హేమంతరావు

మిగతా 2లో..

## కార్యదర్శుల బతుకు గోస..!

అప్పులు చేసి పనులు.. బిల్లులు రాక ఇబ్బందులు...




-అదనపు భారంతో మానసిక ఒత్తిళ్లు
-యాప్‌లతో యాతన
-గత్యంతరం లేక తప్పని విధులు

**ప్రజాపక్షం/పినపాకః** గ్రామపంచాయతీ పాలకుల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక పాలన కొనసాగుతున్నది. పంచాయతీ కార్యదర్శులు అంతా తామై పల్లెల్లో పాలనను ముందుకు నడిపిస్తున్నారు. ప్రభుత్వాల నుంచి సరైన నిధులు రాకపోగా గ్రామపంచాయతీల్లో ఉన్న నిధులను కూడా డ్రా చేసుకునేందుకు వీలులేకుండా ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపివేసింది. దీంతో గ్రామాల్లో చెత్త సేకరణకు ట్రాక్టర్ల నిర్వహణ, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి పనులకు కార్యదర్శులు సొంతంగా డబ్బులు ఖర్చు చేశారు. కానీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులపాలై అవస్థలు పడుతున్నారు. ఇటీవల కాంగ్రెస్ సర్కార్ కొంత మేరకు బిల్లులను విడుదల చేయగా, కార్యదర్శులు చేయించిన పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయించేందుకు ప్రత్యేకాధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి

మిగతా 2లో..

## చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింభించాలి



-యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ అభివృద్ధి
-పిక్నిక్ స్పాట్‌గా ఖమ్మం ఖిల్లా
-పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చారిత్రిక ఆనవాళ్లు ప్రతిభింభించేలా అభివృద్ధి చేయాలని ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పురావాస్తు, పర్యాటక శాఖాధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా వంటి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్

మిగతా 2లో..

# మహిళా ప్రాంగణ విద్యార్థినులకు కలెక్టర్ అభినందనలు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఎంపిహెచ్‌డబ్ల్యూ ఫలితాల్లో రాష్ట్ర జిల్లా స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినిలకు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. ఎంపిహెచ్‌డబ్ల్యూ (మల్టి పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినిలు మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎంపిహెచ్ డబ్ల్యూ పరీక్షల్లో ఫస్ట్ ఇయర్ మొదటి 10 ర్యాంకుల్లో 1,6, 8, 10 స్టేట్ ర్యాంకులు, ద్వితీయ సంవత్సరంకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ రెండవ ర్యాంకు నుంచి 12వ ర్యాంకులను అదేవిధంగా జిల్లా స్థాయిలో మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 1 నుంచి 10 ర్యాంకులు ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినిలకు వచ్చాయని మహిళా ప్రాంగణ మేనేజర్ వేల్పుల విజేత కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిహెచ్‌డబ్ల్యూ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడానికి కృషి చేయాలన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాల్లో ఎద గవచ్చు వంటి విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మొదటి



సంవత్సరంలో రాష్ట్ర స్థాయి మొదటి, ఆరు, ఎనిమిది, పది ర్యాంకుల విద్యార్థినిలు జే. పావని, ఎం. శ్రావణి, డి. సంధ్యావిక, బి. కల్పనలను అదేవిధంగా రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినిలు మనీలా, ప్రమీలరాణి, బి. రచన, పి. శాంతిప్రియ, బి. శిరీష, బి. ఇందు, జే.ఎస్తేర్, డి. సాయికు మారి, ఆర్. శైలజలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణ మేనేజర్ వేల్పుల విజేత, నాగ సరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్‌కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గారావు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్‌కు ఎస్‌బిఐటి విద్యార్థులు ఎంపిక

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడ్‌కు తమ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినిలు ఎంపికై నట్లు ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. హైదరాబా ద్‌లో గత వారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్యాంపస్ పూల్ డ్రైవ్‌లో తమ కళాశాల విద్యార్థినిలు అద్భుత ప్రతిభ కనబర్చారని జిల్లాలోని అత్యధికంగా తమ కళాశాల విద్యార్థినిలు ఐదుగురు ఎంపిక కావడం తమకు గర్వకారణమని గుండాల కృష్ణ తెలిపారు. అటానమస్ హోదా సాధించిన తర్వాత తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ వివిధ దశల్లో నిర్వహించిన ఎంపికల పరీక్షల్లో మొదట ఆన్‌లైన్ పరీక్షలో తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికయ్యారని, చివరి హెచ్‌ఆర్ రౌండ్ లో ఐదుగురు అర్హత సాధించారని ఆమె తెలిపారు. ఎంపికైన వారికి ఆరు నెలల పాటు శిక్షణలో భాగంగా రూ.3.60 లక్షలు అందుకుంటా రని తదనంతరం రూ. 9లక్షలకు పైగా వార్షిక ఆదాయం పొందుతా రని తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ 50కు పైగా అభి వృద్ధి చెందిన దేశాల్లో విస్తరించిన సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్‌లో తమ కళా



శాల విద్యార్థినిలు సిస్టం ఇంజనీర్లుగా ఎంపిక కావడం హర్షణీయమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సహకారంతో నిర్వహించిన ఎంపికలలో జిల్లాలోనే అగ్రగా మిగా నిలవడంపై టాస్క్ యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఛైర్మన్, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఏవివి శివప్రసాద్, జే. రవీంద్రబాబు, ఎస్. శ్రీనివాసరావు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిబిసికి వారబంధి లేకుండా నీటిని విడుదల చేయాలి

ప్రజాపక్షం/బోనకల్‌: బిబిసి కాలువకు వారబంధి లేకుండా నీటిని విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఐదు మైనర్ కాలువలను సిపిఐ బృందంతో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనం దరావు మాట్లాడుతూ..వారబంధితో బిబిసి కాలువ నుండి ఆళ్లపాడు, నారాయణపురం, కలకోట, ముష్టికుంట్ల, చిరునోముల మైనర్‌కాలువల చివరి భూములలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. మొక్కజొన్న పంట కంకి సమయంలో నీరు అందకపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారబంధిలో నీరు విడుదల చేసి, నిలిపివేసే సరికి కనీసం మైన ర్ కాలువలోకి నీరు రాని పరిస్థితి నెలకొనందని అన్నారు. గత పంట పత్తిసాగు సమయంలో నీరు అందక పూత, కాయ తగ్గి రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. మైనర్‌కాలువ సమీపంలో ఎక్కువశాతం కౌలురై తులే ఉన్నారని, కౌలు, పెట్టుబడి, ఎరువులు, పురుగుమందుల ధరల పెరిగి ఇప్పటికే అప్పులో ఉన్నారని అన్నారు. పంటలు ఎండితే కౌలు రైతులకు ఆత్మహత్య శరణ్యమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చ



రించారు. నీరు అందక రైతులు నష్టపోతే ప్రభుత్వమే బాధ్యత వహించా లని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో వచ్చి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయ రాజు, కాంగ్రెస్ నాయకులు పారా వెంకటమోహన్‌రావు, షేక్ దస్తగిరి, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, రైతులు కాలసాని నాగేశ్వర రావు, పారా శ్రీనివాసరావు, పారా నారాయణరావు, మరీదు రామా రావు, అల్లిక శ్రీనివాసరావు, మరీదు ఉపేంద్ర, రాము పాల్గొన్నారు.

# సిటి పోలీసు యాక్ట్ అమలు

**అనుమానాస్పదంగా తిరుగుతున్న పదిమంది అరెస్ట్**

ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : నగరంలో సిటి పోలీసు యాక్ట్ అమలులో ఉందని అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి సమయంలో రోడ్లపై ఎవరూ తిరగవద్దని వన్‌టౌన్ సిఐ ఉదయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. సోమవారం అర్ధరాత్రి అనుమానాస్పదంగా ద్విచక్రవా హనాలపై తిరుగుతున్న పది మంది యువకులను అరెస్ట్ చేసినట్లు పేర్కొ న్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, రాష్‌డ్రైవింగ్, పుట్టిన రోజుల పేరుతో రోడ్లపై కెక్ కట్‌చేసి కేరింతలుకోడుతూ ఇతరులకు అసౌకర్యాం కలిగించేవిధంగా ప్రవర్తించడం నిషేదమన్నారు. సిటియాక్ట్ అమలులో ఉన్నందున యజమానులు సమయానికి మించి తమతమ వ్యాపార సముదాయాలు, దుకాణాలు, రెస్టారెంట్‌లు మూసివేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేస్తామన్నారు. పోలీసు కమిషనర్ సునీల్‌దత్ ఆదే శాల మేరకు పోలీసు యాక్ట్ అమలులో ఉందని దానిని దృష్టిలో ఉంచు



కుని ప్రజలు వ్యవహరించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడితే ఉపేక్షించేదిలేదన్నారు. ప్రధానంగా యువత ఈయాక్ట్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే అరెస్ట్ చేసి జైలుకు పంపుతాయని హెచ్చరించారు.

# కరాటే పోటీల్లో రెజొనెన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి ఛాంపియన్ షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పాఠశాల రెజొ నెన్స్ విద్యార్థులు అండర్ 14 బాలుర కటా విభా గంలో కె. ధనుష్ బంగారు పతకాన్ని, అండర్ 14 స్పారింగ్ (కుమిటే) విభాగంలో పి. రాంప్ర




సాద్ రజత పతకాన్ని సాధించడంతో పాటు అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్ షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్లు కె. శ్రీధర్‌రావు, కృష్ణవేణిలు మాట్లాడుతూ 14 ఏళ్ల వయస్సులోనే కరాటే పోటీల్లో జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ ట్రోఫీని గెలుచుకోవడం గొప్ప విషయమన్నారు. తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలుపరుస్తున్నామన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపా ధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరమ్మ కుటుంబానికి సిపిఐ పరామర్శ

**-పరామర్శించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి**

ప్రజాపక్షం/బోనకల్‌: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డితో



కలిసి మంగళవారం పరామర్శించారు. ముందు గా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వరమ్మ కుటుంబానికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షతగాత్రులు కోలు కునేంత వరకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, జీవనభృతి కల్పించాలని కోరారు. వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజ నేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, చిరునో ముల శాఖ కన్వీనర్ జయరాజు తదితరులున్నారు.

# ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలి

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: ప్రజలకు, ప్రభుత్వాని మధ్య వారధులుగా పని చేస్తున్న విలేకరు లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మాస్‌లైన్ పాలేరుడివిజన్ కార్య దర్శి బందెల వెంకయ్య మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజకీయనాయకులు, మాఫియాలు, రౌడీలు, గుండాల సవాళ్లను ఎదుర్కొంటూ తన కలాన్ని నమ్ముకొని ప్రజా క్షేమం కోసం పరితపించే విలేకరుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. యాజమాన్యాలు పారితోషకాలు ఇవ్వకున్నప్పటికీ కుటుంబాలను బ్రతికించుకుంటున్నారని, ఇండ్లు, ఇండ్ల స్థలా లు, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. లేని పక్షంలో త్యాగాలకు వెనకాడని సిపిఐఎం ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు.

# పంట వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

ప్రజాపక్షం/చింతకాని : జిల్లాలో సాగవుతున్న పంటల వివరాలను సమగ్రంగా నమోదు చేయా లని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సూచిం చారు. చింతకాని మండలంలో పలు గ్రామాల్లో డిజిటల్ క్రాఫ్ బుకింగ్ సర్వే తీరును పరిశీలిం చారు. ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ రైతు లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,



పంటలు విక్రయానికి ఏర్పాట్లు , మద్దతు ధర తదితర అంశాల్లో ఈ సర్వే కీలకంగా నిలుస్తుం దని తెలిపారు. సర్వే పక్కాగా నమోదు చేయాలన్నారు. అనంతరం మొక్కజొన్న పంటను పరిశీ లించి సస్యరక్షణ చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎస్ మానస, ఏఈవోలు రాము, సుప్రజ, కళ్యాణి, ఆయేషా, తేజ , రైతులు పాల్గొన్నారు.

# ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యశాస్త్రి మృతి

ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ అర్చకులు కురవివెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి(52) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం 4గంట లకే నిద్రలేచి ఆలయానికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఒక్కసా రిగా గుండెపోటు రావటంతో కుప్పకూలి తుదిశ్వాస విడిచారు. గత 20 సంవత్సరాలుగా జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే స్వామి వారి నిత్య కళ్యాణం, స్వామి వారి ఉత్స వాలు తదితర కార్యక్రమాల్లో సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వ హించే వారు. దేవాదాయశాఖ నుండి రూ.20వేలు దహన ఖర్చు



లకు ఈఓ కొత్తూరు జగన్మోహన్‌రావు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు అందించారు. ఆయ నకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న ఆలయ ఈఓ కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఇతర ఆలయ సిబ్బంది తదితరులు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యు లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తుమ్మల యుగేందర్‌కు కాకాని బర్త్‌డే గిఫ్ట్

### - వినూత్నంగా శ్రీసిటీలో వరి నాటుతో పేరు రాసి శుభాకాంక్షలు






**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌:** తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగేందర్ పుట్టినరోజు వేడుకలను ఏదులాపురం మున్సిపాల్టీపరిధిలోని బారుగూడెంలో గల శ్రీసిటీలో ఆయన అభిమాని కాకాని యశ్వంత్ వినూత్న రీతిలో మంగళవారం వేడుకలు జరిపాడు. పుట్టినరోజును పురస్కరించుకొని గత మూడు రోజుల క్రితం శ్రీసిటీలోని వరి పొలంలో హ్యాపీ బర్త్‌డే యుగేందర్ అన్న,కాకాని అని రాసి వరి నాటు వేపించాడు. అలాగే శ్రీసిటీలోని మంత్రి నివాసంలో అభిమానులతో కలిసి అర్ధరాత్రి 12గంటలకు యుగేంధర్ ముఖచిత్రం కలిగిన మాస్కులను పెట్టుకొని పటాసులు కాలుస్తూ ఉత్సాహంగా కేక్ కటింగ్‌ను చేశారు. వీటిని సామాజిక మాధ్యమాలలో పెట్టడంతో బాగా వైరల్‌గా మారి, పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ సిబ్బంది విజయ్‌రెడ్డి, అభిమానులు యాకయ్య, జానీ, ఉప్పి, మహేష్, కళ్యాణ్, వినయ్‌కుమార్, నాగేంద్రబాబు, కాసిం తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతుకలు..లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/కారేపల్లి :** వేల గొంతులు..లక్షల డప్పుల మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆదేర్ల అంజయ్య మాదిగ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఫిబ్రవరి 7వ తేదీన వేల గొంతులు, లక్షల డప్పులు మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనకు మాదిగస్తులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి మాదిగ బిడ్డలు ఎవరి డబ్బుకు వారే సంకనేసుకుని ఫిబ్రవరి 7వ తేదీన శుక్రవారం ఛలో హైదరాబాద్ తరలి రావాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యారని, ఎస్సీ వర్గీకరణపై తక్షణమే నిర్ణయం తీసుకొని వర్గీకరణ అమలు చేయాలని కోరారు.

## అంతరాయం లేని విద్యుత్ సరఫరే లక్ష్యం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలో అంతరాయం లేని విద్యుత్ ను అందించే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ సంస్థ ఎస్ఈ సురేందర్ పేర్కొన్నారు. మండలంలోని ముజ్జుగూడెం విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళవారం ఇంటర్ లింక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరం విద్యుత్ ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 39 విద్యుత్ సబ్ స్టేషన్లలో ఇంటర్ లింకులను చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రఘునాధపాలెం, నేలకొండపల్లి, ముజ్జుగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇంటర్ లింక్ లైన్ వలన సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉండదని అన్నారు. విద్యుత్ ను నిరంతరం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడీ కొక్యానాయక్, ఏఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చికి రూ. 25 వేలు గిట్టుబాటు ధర కల్పించాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మిర్చి పంటకు రూ. 25 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. పాపకొల్లులో యాసా రోశయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన రెండేళ్లుగా చీడపీడలతో తెగుళ్లతో దెబ్బతిన్న మిర్చి రైతు ఈ సంవత్సరం మిర్చి ధరలు దారుణంగా పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టి వేయబడ్డాడని అన్నారు. క్వింటాకు 21 వేల దరపలకగా ప్రస్తుతం 14 వేలకు పడిపోయిందని బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు పది వేల నుంచి 12 వేలకు మించి ధర పెట్టడం లేదని దీనితో మిర్చి రైతాంగం ఒకవైపు పెరిగిన పెట్టుబడులు మరోవైపు తగ్గిన దిగు దిగుబడులు ఇంకోవైపు ఆశనిపాతంలా పాతాళానికి పడిపోయిన మిర్చి ధరతో అప్పుల బారిన పడిన రైతాంగం ఆత్మహత్యలే శరణ్యమనే పరిస్థితుల్లోకి వెళ్తున్నారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని మిర్చి రైతుకు పాతికవేల రూపాయలు మద్దతు ధర కల్పించేలా సరైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్వింటాకు అయిదు వేల రూపాయలు బోనస్ ఇవ్వాలని, తద్వారా దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పూడల సుధాకర్, అప్పికట్ల శ్రీనివాసరావు, కొట్టి నరసింహరావు, బ్రహ్మరావు, అప్పికట్ల సతీష్, వేణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టిరోడ్డును తలపిస్తున్న బిటి రోడ్డు..!

### -దుమ్ములేపుతున్న వాహనాలు
### -ఇబ్బందులు పడుతున్న ప్రజలు, ప్రయాణికులు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి మట్టి రోడ్డును తలపిస్తోంది. తారురోడ్డుపై ఇరువైపులా సగానికి పైగా మట్టిచేరడంతో వాహనాల రాకపోకలతో దుమ్ములేవడంతో ప్రయాణికులు, వాహనదారులు రోడ్డుకి ఇరువైపులా ఉన్న వ్యాపారులు, గృహ సముదాయాలవారు దుమ్ముతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి పక్కన ఉన్న కొందరు గృహ నిర్మాణాలు చేపడుతూ ఇసుక మట్టి, ఇటుకలు రహదారిపై పోసి ఉండటంతో పాటు, ప్రధాన రహదారికి ఇరువైపు సైడు డ్రైనేజీ మంజూరు కావడంతో ఇటీవల మట్టితవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో మట్టంతా బీటీ రోడ్డుకు సగానికి పైగా చేరింది. నిత్యం ప్రధాన రహదారిపై వేలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో లేస్తున్న దుమ్ముతో వెనక వస్తున్న వాహనాలు సైతం కన్పించకుండా పోతున్నాయి. అంతే కాకుండా రహదారి పక్కన వ్యాపారులు విక్రయిస్తున్న తినుబండారాలపై దుమ్ము పేరుకుపోతుంది. నిత్యం దుమ్మును పీలుస్తున్న ప్రజలకు శ్వాసకోస సంభందిత వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బీటీ రోడ్డుపై పేరుకపోయిన మట్టిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యం

### నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో డా.మట్టా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయకుమార్. మంగళవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దయానంద్ హాజరై గ్రామాల వారీగా కాంగ్రెస్ నాయకులు నుండి అభిప్రాయాలు, ఇబ్బందులు తదితరాలను తెలుసుకున్నారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోస్థానిక సంస్థలకు ఎన్నికలు నోటిఫికేషన్ రానున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి తెలియజేయాలన్నారు. అభ్యర్థి ఎన్నిక విషయంలో, గ్రూపులు కట్టకుండా ఐక్యంగా ఎన్నుకోవాలని, మీరు ఎన్నుకున్న అభ్యర్థి ఎన్నికల బరిలో అఖండ విజయంతో గెలవాలన్నారు. ప్రతిపక్ష పార్టీ మాటలను పట్టించుకోవాల్సిన లేదని, ఆ నాయకుల పని అయిపోయిందని ఆనాడు, ఈనాడు కేవలం మాటలు గారడీతోనే ప్రజాక్షేత్రంలో ఉంటున్నారని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్న, నాడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నారన్నారు. మీ గ్రామాభివృద్ధి, మీ చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం




**ప్రజాపక్షం / పాల్వంచ :** పట్టణ పరిధి విరాట్‌నగర్‌లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుడు పెద్దోజు నాగాచారి, శశాంకాచారి ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుండే ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం జరిపారు. శాంతి హోమం చేశారు. తొలుత స్వామివారి పతాక ఆవిష్కరణ, ఆలయ నిర్మాణానికి తొలుత పూనుకున్న ప్రముఖుల పేర్ల శిలాఫలకం ఆలయ ప్రధాన ధర్మకర్త కాపర్తి వెంకటాచారి ఆవిష్కరించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నాంపల్లి వేణుగోపాలచారి, మోతుకూరి రవీంద్రచారి, కోశాధికారి జుజ్జూరి ప్రభాకరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సీతారామచారి, కాసర్ల రామారావు, కమిటీ సభ్యులు వెంకటచారి, తిరుమలాచారి, బ్రహ్మరావు, రాఘవాచారి, శ్రీనివాసరావు, శ్రీపాద సత్యనారాయణ, మధు, తిరుపతి, జోగేశ్వరరావు, మోహనకృష్ణ, మహిళా ప్రతినిధులు పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

# ఎస్‌సీ వర్గీకరణ విషయంలో ఆందోళన వద్దు

### - జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్‌నాయక్
### - లక్షడప్పులు, వేలగొంతుకలకు రూ.15వేలు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌:** సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురుని అందిస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాల్టీలోని ఏదులాపురం ఎస్సీ కాలనీ వాసుల కోరిక మేరకు లక్ష డప్పులు, వేలగొంతుకల కార్యక్రమానికి రూ.15వేలను ఆర్థికసాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 30సంవత్సరాలుగా మందకృష్ణమాదిగ చేస్తున్న పోరాటం అజరామరమైదని కొనయాడారు. నాటి నుంచి తన జాతికోసం భుజంపై వేసిన నల్ల కండువను మార్చకుండా అలుపెరగని పోరాటం చేశారన్నారు. అందులో భాగంగా దేశ అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డును అందుకోవడం అభినందనీయం అన్నారు. జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రత్యేక భేటీని కూడా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టి చర్చించబోతుందన్నారు. తమ న్యాయమైన సమస్య కోసం మాదిగ, ఉపకులాలు చేస్తున్న లక్షడప్పులు, వేలగొంతుకలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే పెద్దతండలోని ఇందిరమ్మకాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు హనుమంత్‌రావును పరామర్శించారు. ఈ సందర్భంగా తన భార్యకు రూ.10వేలను ఆర్థికసాయం చేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.



ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకుల కొక్కురాజు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తేలూరి రవి, ఎస్సీ కాలనీ సభ్యులు పొన్నెకంటి రామకృష్ణ, శ్రీను, మేళ్లచెర్వు రవి, సురేష్, నరేష్, పొన్నెకంటి రమేష్, చక్రవర్తి, అఖిల్, మామిడాల కిరణ్, ఏర్పుల మురళి, ఎల్లయ్య, బంక మధు తదితరులు పాల్గొన్నారు.

# త్రిష మరింత ఎత్తుకు ఎదగాలి

### - ప్రపంచ వేదికలో సత్తా చాటడం గర్వకారణం
### - సిపిఐ ఆధ్వర్యంలో అభినందన సభ




**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం ముద్దుబిడ్డ, ప్రపంచ అండర్ 19 క్రికెట్ కప్ విజేత గొంగటి త్రిష మరింత ఉన్నత శిఖరాలు అందిరోహించి జాతీయ మహిళా ప్రధాన క్రికెట్ జట్టుకు భవిష్యత్‌లో ప్రాతనిధ్యం వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ నాయకులు కంబంమెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో పుట్టి పెరిగి తండ్రి అడుగు జాడల్లో క్రికెట్ ఓనమాలు నేర్చుకున్న త్రిష జాతీయస్థాయికి ఎదగడం, అంతర్జాతీయ స్థాయిలో విజేతగా నిలవడం భద్రాచలానికే కాక, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. భారత్ అండర్ 19 జాతీయ జట్టులో శతకం బాది, ఫైనల్ మ్యాచ్‌లో కీలకమైన మూడు వికెట్లు పడగొట్టి జట్టు విజయానికి ప్రధానభూమిక పోషించిందని, ఉమెన్ ఆఫ్‌ది మ్యాచ్, సిరీస్‌గా నిలిచి విశ్వవేదికను ఆకట్టుకుందన్నారు. మా కళ్లముందే బుడిబుడి అడుగులు వేస్తూ వడివడిగా పైపైకి ఎదగడం సంతోషాన్ని ఇస్తుందని, ఇదే స్పూర్తితో మరింతగా రాణించి భారతజాతీయ మహిళా ప్రధాన జట్టులో చోటు సంపాదించి, అదే జట్టుకు ప్రాతినిధ్యం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, శోభన్, మహేష్, త్రిమూర్తులు, కొండబాబు, గంగాధర్, వెంగళరావు, సాయిరాం, విజయ్, సాయిరామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొనసాగుతున్న ముత్యాలమ్మ జాతర

### - సాంప్రదాయబద్ధంగా పూజలు
### - అమ్మవారిని దర్శించుకున్న పొదెం



**ప్రజాపక్షం/భద్రాచలం :** నియోజవర్గ పరిధిలోని దుమ్ముగూడెం మండల కేంద్రంలో ముత్యాలమ్మవారి జాతర ఘనంగా కొనసాగుతోంది. రెండో రోజు పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. రెండేళ్లకో సారి జరిగే జాతర సందర్భంగా ఆ ఊరి ఆడపడుచులంతా స్వగ్రామానికి చేరుకుని అమ్మకి అత్యంతభక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా రెండో రోజు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఆయనకు ఆలయ సాంప్రదాయాను సారం మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు వీరయ్య వెల్లడించారు. రెండేళ్లకోసారి జాతర జరపడం గర్వకారణమని ఆయన గ్రామస్తులను అభినందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, పూజారి సూర్యచంద్రరావు, పరిమి శ్రీనివాసరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

## విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాసయ్యేలా చర్యలు తీసుకోవాలి

### -ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులపై సంబంధిత హెచ్ఎం, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక దృష్టి సారించి పిల్లలందరూ అత్యుత్తమ మార్కులతో పాసయ్యేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం ఉప్పుసాక గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలు, తరగతి గదులు, అపరిశుభ్రంగా ఉండడం, సైన్స్ ల్యాబ్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడంతో హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి పిల్లలతో ప్రత్యేకంగా సమావేశమై పాఠశాలలో సౌకర్యాలు గురించి అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ అమలు చేస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున పిల్లలందరూ మనసులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుపై దృష్టి సారించి భయం లేకుండా పరీక్షలు రాయాలని,



అందుకు సంబంధిత ఉపాధ్యాయులు పదవ తరగతి పిల్లలలో సబ్జెక్టులలో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ తప్పని సరిగా నిర్వహించి పిల్లలలో ఉన్న పరీక్షల భయాన్ని పోగొట్టాలని అన్నారు. అలాగే స్లీప్ టెస్ట్ నిర్వహణ సక్రమంగా జరగాలని, పిల్లలందరుకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందేలా చూడాలని, పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉండాలని, డార్మెటరీ, డైనింగ్ హాల్, వంట గది, స్టోర్ రూమ్ ప్రతి రోజు శుభ్రం చేయాలని, వంట చేసే సిబ్బంది శుభ్రత పాటించాలన్నారు.హెచ్ఎం, వార్డెన్, సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని అన్నారు. అనంతరం సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ క్లాసులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం భీమ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# రామాలయ నిర్మాణానికి రూ.15 లక్షల విరాళం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మొండికుంటలో రామాలయ నిర్మాణం గురించి తెలియగానే విశాలమైన మనసుతో సువిశాల మండప నిర్మాణానికి రూ 10లక్షలు ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ చదువుకున్న ఒడి కోసం, ఊరి ఆసుపత్రి కోసం, వృద్ధాశ్రమం కోసం, వైకుంఠ ధామం, పంచాయితీ భవనం వద్ద ప్రతిష్టించిన విగ్రహాల కోసం తన వంతు సహాయాలు అందించి ఊరుపై తనకున్న ప్రేమను చూపారు. ఇప్పుడు ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల గుడి ప్రతిష్టాపన కార్యక్రమం కొంత ఆలస్యం అవుతుందని తెలుసుకొని ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించే బాధ్యతను, భారాన్ని భుజానికి ఎత్తుకున్నారు. యాగశాల నిర్మాణం, వేద పండితులు నిర్వహించే యజ్ఞ యాగాదులు, ధ్వజస్తంభ ప్రతిష్ట, శ్రీసీతా రాముల వారి మహా ప్రతిష్టాపన, మహా అన్నదానం ఇలా 5 రోజుల పాటు జరిగే అన్ని కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలంటే దాదాపు 15లక్షల రూపాయల వరకు నిధులు అవసరం. ఇంత భారీ మొత్తం వెచ్చించి ఈ క్రతువు పూర్తిచేసేందుకు, ఊరంతా పండుగ చేసేందుకు నేను ఉన్నానంటూ మళ్లీ ముందుకు వచ్చారు సత్యనారాయణ రెడ్డి తన నిర్ణయాన్ని మంగళవారం మొండికుంటలోని రామాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆలయ కమిటీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన ప్రకటించారు. గుడి నిర్మాణానికి, ప్రతిష్టాపన మహోత్సవానికి మూడింట ఒక వంతు నిధులు తనే ఇస్తూ ఈ మహత్కార్యం నిర్వహించ తలపెట్టిన ఆయనకు ధన్యవాదములు తెలిపారు. అతి త్వరలో మన ఊర్లో శ్రీ సీతారాముల ప్రతిష్టాపన పండుగ చేసేందుకు నడుం బిగించిన ఆ శ్రీమంతుడి సంకల్పానికి మొండికుంట గ్రామం తరపున ఆ గ్రామ ప్రజలు సత్యనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సప్లమెంటరీ ఓటర్ల జాబితా 2పై సమావేశం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వరప్రసాద్ అధ్యక్షతన 2వ గ్రామ పంచాయితీ ఎన్నికల కొరకు వార్డుల వారీగా సప్లమెంటరీ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల లిస్ట్ తెలియజేయుటకు గాను మండల స్థాయి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీవో ముత్యాలరావు మాట్లాడుతూ అశ్వాపురం మదర్ రోల్ నుండి మొత్తం 32,920 ఓట్లు ఉండగా సప్లిమెంటరీ 1 నుండి 386 ఓట్లు కొత్తగా వచ్చాయని, అనంతరం ప్రస్తుతం సప్లమెంటరీ 2 నుండి 269 ఓట్లు కొత్తగా వచ్చాయని మొత్తం 33,563 ఓట్లను పరిగణలో తీసుకొని ఆయా రాజకీయ నాయకులకు ఆ యొక్క లిస్టులను అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, మండల పరిషత్ అధికారులు, మండలంలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టా భూముల్లో బోర్లు మంజూరు




**ప్రజాపక్షం/చంద్రుగొండ:** పలు గ్రామాల్లో పట్టాలున్న పోడు భూముల్లో బోర్లు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భోజ్య నాయక్ తెలిపారు. మంగళవారం మంజూరైన పత్రాలను స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో రేంజర్ ఎల్లయ్యకు అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ఎంఎల్‌ఏ ఆదినారాయణ చొరవతో ఐటిడిఏ ద్వారా 163 బోర్లను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇటీవల మండల పర్యటనకు వచ్చిన ఎంఎల్ఏకి పోడుదారులు నీటి సమస్యపై విన్నవించుకోగా స్పందించి బోర్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోడు పట్టాలున్న గిరిజన పోడు భూములదార్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## లక్ష డప్పులు..వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఈనెల 7న హైదరాబాద్‌లో మంద క్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష డప్పుల మోత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు, మండల ఇన్‌చార్జ్ చాపలమడుగు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం చంద్రుగొండ డప్పులతో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం కోసం డప్పులతో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చాపలమడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఒక దశకు చేరుకుందని, ఇటువంటి సమయంలో మన పోరాటం కూడా నికార్సుగా, నిఖచ్చితంగాగ చేయాలన్నారు. ప్రతి ఇంటి నుండి ఓ డప్పుతో కార్యకర్తలు బయలుదేరాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు చాపలమడుగు రామరాజు, రాములు, నరేష్, ప్రసాద్, పిడమర్తి వెంకటేశ్వర్లు, చాపలమడుగు వెంకటేశ్వర్లు, కాంపాటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15న ప్రభుత్వ సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/కారేపల్లి:** సంత్ సేవాలాల్ మహరాజ్ ఫిబ్రవరి 15న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవుదినంగా ప్రకటించాలని టీజీటీటీఎఫ్ సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి 15న స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా ప్రకటించి ఉన్నారని, లంబాడీల ఆరాధ్య దైవం సంత సేవాలాల్ మహరాజ్‌కి భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. కాబట్టి ప్రభుత్వం ఫిబ్రవరి 15న సాధారణ సెలవుదినంగా ప్రకటించాలని కోరారు.

## పోలీసుల అదుపులో బిఆర్‌ఎస్ నాయకులు




**ప్రజాపక్షం/భద్రాచలం :** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ వద్ద ఆందోళనకు బిఆర్‌ఎస్ పిలుపివ్వడంతో ముందస్తుగా బిఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ప్రజాపాలనలో ముందస్తు నిర్భందాలపై బిఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని ఓటు వేసి గద్దెనెక్కిస్తే ప్రజలను నట్టేట ముంచిదే కాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. నిర్భంధాలతో ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరని, ప్రజాగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పతనం కాక తప్పదని జోస్యం చేశారు. అరెస్టయిన వారిలో ఆకోజ్ తో పాటు డానియేల్ ప్రదీప్, పుట్టిగోపి ఉన్నారు.

# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ యువ నాయకులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని, కంటి వైద్య శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో తుమ్మల యుగంధర్ పాల్గొని కేక్ కట్ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, నల్లమల వెంకటేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం త్రిటౌన్ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం చిమ్మపుడి గ్రామంలో గుత్తా రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు వీరునాయక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు మాధంశెట్టి హరిప్రసాద్, బిఆర్ఎస్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండ్ల ముత్తయ్య, కాళంగి వీరబాబు, మద్దుల నాగేశ్వరరావు, రాచర్ల రామ్మూర్తి, పోతురాజు రమేష్, గంగిరెడ్డి విజయ్, గాదె వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పులిగుండాల ప్రాజెక్టులో విద్యార్థుల సందడి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పెనుబల్లి మండలంలో ఉన్న పులిగుండాల ప్రాజెక్టులో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నివేదిత అధ్యక్షతన ఆట పాట నృత్యాలతో సందడి చేశారు .ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు సువర్ణ, భీమ నాయక్, సిద్ధార్థ విక్రమ్ సింగ్, మంజుల, ఉమా, రామ్ సింగ్‌లు అడవులలో ఉండే మొక్కలు పెరిగే జంతువులు, చెట్లు వలన ఉపయోగాలు, అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

## తాగునీటి సమస్యకు తావివ్వొద్దు

**ప్రజాపక్షం/భద్రాచలం :** రానున్న వేసవిలో జిల్లాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మిషన్ భగీరథ ఇఇ తిరుమలేష్‌ను మండల స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పరిస్థితిని సమీక్షించాలన్నారు. మండల స్థాయి ఎంపిడిఓలు, పంచాయితీ కార్యదర్శులు, మిషన్ భగీరథ ఏఇలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి సమస్యలు తలెత్తక్కుండా చూడాలన్నారు. అవసరమైన చోట చేతిపంపులు, బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు.

## ఓబిసి సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్రంలో బిసి కుల గణన విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు కాంగ్రెస్ ఓబిసి సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓబిసి సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే బిసి కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టి మాట నిలుపుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటను పరిశీలించిన అధికారులు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కోయచలక గ్రామంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన వరి పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. కోయచలక గ్రామంలో నకిలీ వరి విత్తనాలతో పలువురు రైతులు వరి సాగు చేసి నష్టపోయారు. సమాచారం అందుకున్న ఏడిఏ కొంగర వెంకటేశ్వర్లు, ఏవో ఉమామహేశ్వరరెడ్డి, ఏఈవో కార్తీక్ మంగళవారం పరిశీలించారు. సంబంధిత విత్తన కంపెనీ అధికారులతో మాట్లాడారు. రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, మండల కన్వీనర్ దీప్లానాయక్, మార్కెట్ డైరెక్టర్ చెరుకూరి సీతారాములు, మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు, మేళ్లచెరువు రాంప్రసాద్, మాధంశెట్టి హన్మంతరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బాలల రక్షణకే బాల రక్షా భవన్

### - కలెక్టర్ జితేష్ వి పాటిల్

**ప్రజాపక్షం/భద్రాచలం :** బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్షణ భవన్‌లోని అన్ని గదులను ఆయన పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాలరక్షాభవన్‌లో కావాల్సిన వస్తువులు, కార్యాలయానికి అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనాను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షా భవన్‌లో బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీస్ విభాగం, జాతీయ బాలల కార్మిక నిర్మూలనా పథకం అధికారులంతా ఒక చోట అందుబాటులో ఉంటారన్నారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ భారతీయ రాణి, డిసిడిఓ హరికుమారి, సిడబ్ల్యూసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ సందీప్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎఫ్ఎల్ఎస్ బాలమేళ

### - నర్సాపురం కాంప్లెక్స్‌లో సంబురం

**ప్రజాపక్షం/భద్రాచలం :** దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం స్కూల్ కాంప్లెక్స్ 24 పాఠశాలల పరిధిలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎస్ బాలమేళ25 అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాస్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ స్థాయి, మండల స్థాయిలో ఎంపికైన పాఠశాలలను జిల్లా స్థాయికి పంపించి అక్కడ ఎంపికైన ఉత్తమ పాఠశాలలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా ఉత్తమ పాఠశాలల ఎంపిక కోసం కారంపుడి దశంబాబు ఆధ్వర్యంలో చిరుగుమల్ల శ్రీనివాస్, కిషన్, ఆశాలత సభ్యులుగా ఆయా పాఠశాలలను సందర్శించి రిపోర్టులు తయారు చేస్తారని తెలిపారు.

## డయల్ 100ను వినియోగించుకోండి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసు కమీషనర్ సునిల్‌దత్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనవరి మాసంలో డయల్ 100కు నాలుగువేల యాభైఆరు కాల్ రాగా విచారించిన అనంతరం 57 కాల్స్‌కు మాత్రమే కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేశామని తెలిపారు. వీటిలో హత్యాయత్నం 1, మహిళాపై వేధింపులు 1, దొంగతనాలు 9, సాధారణఘాతాలు 14, ప్రమాదాలు 11, అనుమానాస్పద మరణాలు 4, ఇతర కేసులు 17 ఉన్నాయని తెలిపారు. అత్యవసరానికి వినియోగించే డయల్ వందను కొందరు ఆకతాయిలు ఫెక్ కాల్స్ చేస్తు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు సహాయం పోదలేకపోతారన్నారు. ఫెక్ కాల్స్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని వేళాల్లో అన్ని రోజులు అందుబాటులో ఉండే డయల్ 100ను అత్సవపరానికి మాత్రమే వినియోగించుకోవాలని జిల్లావాసులకు సిపి సూచించారు.

## సర్వజ్ఞ విద్యార్థినికి బంగారు పతకం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని కె. శ్రీరామ కృతిక జాతీయ స్థాయి షాటోకాన్‌లో అద్భుత ప్రతిభను చాటి బంగారు పతకాన్ని సాధించింది. ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘ భవనంలో సైదులు కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్ షిప్‌లో సర్వజ్ఞ విద్యార్థిని కె. శ్రీరామ కృతిక బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. నీలిమలు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు ఆటల్లో శిక్షణనిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు తమ పాఠశాల కృషి చేస్తుందన్నారు. ఆడపిల్లలకు స్వీయ భద్రతలో భాగంగా పాఠశాలలో కరాటే నేర్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థినికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పవిత్ర, కరాటే మాస్టర్ ఉపేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్విట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, అయినాల నర్సింహారావు, బొడ్డు రామ్‌లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన ఉపాధ్యక్షులు వారాల అజయ్ పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు అల్పాహార వితరణ

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం పాత పినపాక జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పాత పినపాక జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్లో మంచిగా చదువుకోవాలని వారికి అల్పాహారం కోసం ఆర్థిక సహాయం నంబూరు మోహన్‌రావు అందచేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రిస్టిక్ జిఎస్టి కో ఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, డిసి దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవీ విగ్రహానికి భూమి పూజ



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు జక్కంపూడి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం సరస్వతీదేవీ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు మంగళవారం జక్కంపూడి కిషోర్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం జోసెఫ్, టీచర్స్, గ్రామ పెద్దలు సామినేని రామఅప్పారావు, రాందాస్, జక్కంపూడి రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీమా చెక్కులు అందజేత

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** డిసిసిబి బ్రాంచ్ పరిధిలో గల పెద్దగోపవరం పిఏసిఎస్ సంఘం నందు రుణాలు పొంది ఇటీవల అనారోగ్యంతో ముగ్గురు సభ్యులు మృతి చెందారు. సభ్యులకు ప్రభుత్వం బీమా పథకం కింద మంజూరై నగదును వారి కుటుంబసభ్యులకు మంగళవారం అందచేశారు. సొసైటీ సభ్యులైన షేక్ బాబు, నంద్రు శ్యామ్‌సుందర్, శీలం శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందగా వారి కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి రూ.50వేలు బీమా చెక్కులను అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈకార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ దివ్య, డైరెక్టర్ వేమిరెడ్డి వెంకటరెడ్డి, సూపర్వైజర్ సుధాకర్, ఈఓ వీరారెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన కారం సీతారాములు ప్రమాదవశాత్తు కరెంటు పోలు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యి మంచానికి పరిమితమై, ఏ పని చేసుకోలేని పరిస్థితుల్లో వైద్య ఖర్చులకి ఇబ్బంది పడుతున్నారని తెలిసి స్పందించిన మణుగూరు పట్టణానికి చెందిన ''జనం కోసం మనం'' స్వచ్ఛంద సంస్థ రూ. 15 వేలు నగదు, 50 కేజీలు బియ్యం, నిత్యావసర సరుకులు సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి సభ్యులు, కొండా మురళీ, పునాటి పాపయ్య, వారా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించాలి



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రానున్న వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. సురేందర్ తెలిపారు. మంగళవారం డివిజనల్ ఇంజనీర్స్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్లతో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. సురేందర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ కార్యాచరణ మేరకు సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. ఖమ్మం సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ ఆఫీసర్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రులు, ఇతర అత్యవసర సర్వీసులకు ప్రత్యామ్నాయ పద్ధతుల్లో విద్యుత్ సరఫరాకు ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటిష్ట పర్చాలన్నారు. విద్యుత్ అంతరాయాలను వెంటనే పరిష్కరించడానికి ఎమర్జెన్సీ రెస్టోర్ టీమ్ వాహనాలను ఉపయోగించాలన్నారు. రబీకి సరిపడ విద్యుత్ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడకుండా 13 సబ్ స్టేషన్లలో లోడుకు అనుగుణంగా సామార్థ్యాన్ని పెంచడం జరిగిందన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడు పడకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను, ఇంప్రూమెంట్ ట్రాన్స్‌ఫార్మర్లకై ప్రతిపాదనలు పంపి అనుమతి తీసుకోవాలన్నారు. 33కెవి, 11కెవి లైన్స్ మరమ్మతులను, సబ్‌స్టేషన్ మెయింటినెన్స్‌ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. వేసవిలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్లు నాగేశ్వరరావు, రామారావు, రాములు నాయక్, శ్రీనివాస్, బాబురావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# సెల్ పీకింగ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/మణుగూరు: సెల్ పీకింగ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగురు ఏరియా కార్యదర్శి ఆదేర్ల సురేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మణుగూరు ఓసి మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లుకి వినతి పత్రాన్ని అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఓసిలో సెల్ పీకింగ్ కాంటాక్ట్ కార్మికులకు నెల నెల వేతనాలు చెల్లించడంలో జాప్యం చెయ్యడంతో కుటుంబ పోషణ భారంగా మారి జీతాలు అందాక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వక్తం చేశారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించి సదరు కాంట్రాక్టర్ వద్ద నుండి వేతనాలు సరైన సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకు ద్వారా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి గుర్తింపు కార్డులు మరియు జీతం చిట్టీలు ఇవ్వడం లేదని, లెక్కలతో కూడిన సీ యం పి యఫ్ పాస్ బుక్స్ వెంటనే ఇవ్వాలని బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లింపు జరగడంలేదని సింగరేణి సంస్థ మంచి ఆలోచనతో కాంట్రాక్టు కార్మికులకు బ్యాంక్ ద్వారా నెలసరి వేతనం ఇస్తే ఇన్సురెన్స్ వర్తింపు చేస్తామని, హెచ్‌డిఫ్‌సీ బ్యాంక్ వారు ఒప్పుకోవడం జరిగిన జీతాలు మాత్రం సదరు కాంట్రాక్టర్ అట్టి బ్యాంకు ద్వారా చెల్లింపు చెయ్యడం లేదని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని రక్షణ పరికరాలు ఇవ్వాలని హెల్త్ కార్డులు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ ఏఐటీయూసీ నాయకులు జెల్లరాపు రమేష్, కాంట్రాక్టు కార్మికులు ప్రవీణ్, సుమంత్, సారయ్య, ప్రవీణ్ కుమార్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల యుగందర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/పెనుబల్లి: పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. లంకపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ నున్నా రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు తుమ్మల యుగంధర్ ప్రత్యేకంగా వచ్చి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ, మామిళ్ళ సత్యనారాయణ, నక్కా ఆనంద్ కుమార్, కొనపాకుల రాంబాబు, గాయం రాంబాబు, బత్తుల చంద్రావు, ఇంజిమళ్ళ రాజాలతో పాటు లంకపల్లి నున్నా యువసేన యువకులు పాల్గొన్నారు.

**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పెనుబల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, దొంతు మాధవ్, నిరంజన్, కమలాకర్, కాసులు, మేకతొట్టి కాంతయ్య, మోరంపూడి బాబురావు, ప్రకాష్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/వైరా: భారతీయ జనతా పార్టీ వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో సన్న చిన్నకారు రైతులకు, చిన్న మధ్యతరగతి ఉద్యోగులకు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలాగా 12లక్షల లోపు టాక్స్ బెనిఫిట్‌ను కలిగిస్తూ వీధి వ్యాపారులకు రూ.10వేల నుండి రూ.30వేల వరకు పెంచుతూ కిసాన్ క్రెడిట్ కార్డు లిమిట్‌ను రూ.3లక్షల నుండి రూ.5లక్షల వరకు పొడిగించి అన్ని వర్గాల ప్రజలకు స్వయం సంవృద్ధి కలిగేలా బడ్జెట్‌ను తీర్చిదిద్దిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌గా అందు కు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు గోపాలకృష్ణ, ఒర్సు శ్రీనివాస్, చింతనిప్పు రామారావు, మాదినేని సత్యనారాయణ, పల్లెపోగు వెంకటేష్, యాదవ్, వాంకుడోత్ శ్రీనునాయక్, మెరుగు ముత్తయ్య, రంగు రమేష్, కూరగాయల దిలీప్, అయ్యప్ప పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండల కేంద్రంలోని రింగ్ సెంటర్ వద్ద తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం చల్లా నాగులు మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని, చిన్న, మధ్య తరగతి కుటుంబాలకు అధిక మేలు చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అభివృద్ధి పథంగా నడిచేలా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌కి మండల పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒక వైపు ప్రతిపక్షాలు మెచ్చుకుంటూ రాజకీయంగా తమ ప్రాబల్యం చాటుకునే విధానంలో బడ్జెట్‌పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాయల రమేష్, నన్నపనేని శారద, సంగితం సాయి, చందు, ఆపద వెంకటరామారావు, వాడపల్లి నాగేశ్వరరావు, వేము అశోక్, చౌడా నర్సింహారావు, బత్తుల బాలకృష్ణ, పులి వెంకటేశ్వర్లు, కాంపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు తనిఖీ



ప్రజాపక్షం/కరకగూడెం: మండల కేంద్రంలోని నందీశ్వర రైస్ మిల్లులో డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లై గుంటి శివకుమార్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 25 సంవత్సరానికి 3,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నందీశ్వరి రైస్ మిల్లుకు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని దీనిలో భాగంగా 870 మెట్రిక్ టన్నులు రైస్ సివిల్ సప్లై కి అప్పగించారని ఇంకా 2130 మెట్రిక్ టన్నులు రైస్‌ను సివిల్ సప్లై కి ఇవ్వవలసి ఉందని ఆయన తెలిపారు.

# ఘనంగా యుగందర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల తనయుడు, యువ నాయకుడు తుమ్మల యుగందర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు బర్త్ డే బాయ్, యువ నాయకుడు తుమ్మల యుగంధర్ హాజరై కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యుగంధర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మానుకోట ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, చలసాని సాంబశివరావు, వినుకొండ కృష్ణ, మట్టా చెన్నారావు, పార్థసారధి రెడ్డి, తోట సుజల రాణి, కుమారి, రజియా పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాకు చర్యలు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : వేసవిలో వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. సురేందర్ తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు 33కెవి మంచుకొండ ఫీడర్‌ను 33కెవి కొత్తలింగాల ఫీడర్‌తో అనుసంధానించారు. అదేవిధంగా 33/11కెవి రఘునాథపాలెం విద్యుత్ ఉప కేంద్రం వద్ద రూ. 20లక్షలతో మరమ్మతులు నిర్వహించి అనుసంధానించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ దీని వల్ల రఘునాథపాలెం మండలం, కామేపల్లి మండలంలోని గ్రామాలకు వేసవిలో అంతరాయాలు లేని విద్యుత్‌ను అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ రామారావు, రఘునాథపాలెం ఎడిఈ ఎం. సంజీవ్‌కుమార్, రఘునాథపాలెం ఏఈ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ కార్యకర్త పిచ్చయ్య మృతి



ప్రజాపక్షం/ మధిర : మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త గరిడేపల్లి పిచ్చయ్య(70) మృతి చెందారు. పిచ్చయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. పిచ్చయ్య మృతి వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మందడపు రాణి, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పిచ్చయ్య పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ గరిడేపల్లి పిచ్చయ్య నిబద్ధత గల కమ్యూనిస్టు కార్యకర్త అని, మధిర, మల్లవరం ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజలను పోరాటాల వైపు నడిపించారన్నారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. సిపిఐ మడుపల్లి గ్రామశాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు, ధర్మతేజ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట సందర్శన



ప్రజాపక్షం/వైరా: కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.రవికుమార్, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి.చైతన్య, మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి సైదులు, వైరా మండలం గన్నవరం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి పంటను ఆశించిన చీడపీడల నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రస్తుతం ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల ఆయిల్ పామ్ చెట్లను మొవ్వు కుళ్ళు తెగులు ఆశించినట్లుగా అధికారులు గుర్తించి నివారణకు కావాల్సిన మందులు గురించి రైతుకు వివరించారు.

# టిఎన్‌జివో అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరాలో వైద్య విధాన పరిషత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, నూతనంగా ఎన్నికైన టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్‌ని, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్‌ని, వైద్య విధాన పరిషత్ డిసిహెచ్.రాజశేఖర్‌గౌడ్, పిహెచ్‌సి వైద్యాధికారి టి.ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కరణ్‌సింగ్ వైద్య విధాన పరిషత్ డాక్టర్ బాలు, వైరా యూనిట్ అధ్యక్షులు టి.ప్రవీణ్, కార్యదర్శి డి.అనంతరాములు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యంలో విషం కలిపి ముగ్గురు మృతికి కారణమైన వ్యక్తికి జీవిత ఖైదు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** భోజనం చేసేందుకు కూర్చున్న వ్యక్తుల కు మద్యం లో విషం కలిపి ముగ్గురు మృతికి కారణమైన వ్యక్తికి జీవిత ఖైదు శిక్ష 30 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తుది తీర్పు వెల్లడించిన ఎస్సీ, ఎస్టీ జిల్లా అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి డి.రాంప్రసాదరావు తుది తీర్పు వెల్లడించారు. ఏసిపి, సీఐ, ఎస్సై లు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామానికి చెందిన బోడ హరిదాసు, బోడ మాల్సూర్, బోడ భద్రు లను అదే గ్రామానికి చెందిన బోడ చిన్న అను వ్యక్తి పెద్దకర్మ భోజనాలకు రమ్మని పలుమార్లు ఇంటి దగ్గరికి వచ్చి పిలిచి తీసుకెళ్లి ఐబి మద్యం బాటిల్ లో విషం కలిపి 14 జనవరి 2021న హత్య చేశారని, నలుగురు నింధితులపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి చార్జ్ షీట్ ఫైల్ చేయడంతో 30 మంది సాక్షులను విచారించి 4 ఫిబ్రవరి 2025 న కోర్టులో హాజరు పరిచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి కృష్ణమోహానావు కేసును వాదించిగా నేరం రుజువు కావడంతో (ఏ.1) నింధితుడు బోడ చిన్నాకు జీవిత ఖైదు తో పాటు రూ.30 వేల జరిమానా విధిస్తూ ఎస్సీ ఎస్టీ అదన మేజిస్ట్రేట్ రాంప్రసాద్ తుది తీర్పు వెల్లడించారు. తిరుమలాయపాలెం మండలంలో ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది చంద్రు తండా గ్రామంలో 2021 సంవత్సరంలో సొంత కుటుంబ సభ్యుల్ని చేతబడి అనుమానాన నెపంతో దశదినకర్మకు పిలిచి (విషం సైనైడ్) కలిసిన మద్యం పోయేగా అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా ఈ సంఘటన పోలీసులకు సవాల్ గా ఏర్పడింది. అప్పుడు గ్రామంలో శవ పంచినామా నిర్వహించిన మృతదేహాలను గ్రామంలోకి తీసుకొచ్చి అంత్యక్రియలు చేయకుండా నింధితుల ఇంట్లో ఉంచగా తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. పంచిన ఈ కేసును అప్పటి ఖమ్మం పోలీస్ కమిషనర్ నేతృత్వంలో పరారీలో ఉన్న నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ కు తరలించారు. అనంతరం చార్జి సీటు ఫైల్ చేసి సుదీర్ఘ విచారణ అనంతరం ప్రధాన నింధితుడు బోడ చిన్నా పై నేరం రుజు అయినందున జీవిత ఖైదు 30.000 జరిమానా వేధిస్తూ ఎస్సీ, ఎస్టీ జిల్లా అదనపు మెజిస్ట్రేట్ డి.రాంప్రసాద్ తీర్పు ఇవ్వడంతో ఇప్పుడు గ్రామంలో విషాదఛాయలను కున్నాయి. చనికావేశంలో చేసిన సంఘటన కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసింది. అప్పటి కేసులో కీలకపాత్ర పోషించి నిందితులపై కేసు నమోదు చేసిన సీఐ సతీష్, ఎస్సై రఘు, ప్రస్తుతం కేసుకు సహకరించిన ప్రస్తుత సీఐ సంజయ్ కుమార్, తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ లను, కోర్టు కానిస్టేబుల్ ఎల్.భద్రాజి, హోంగార్డు బి.వెంకన్న పోలీస్ సిబ్బందిని జిల్లా సీపీ అభినందించాడు.

# వైరా మండలంలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

**రాష్ట్ర మంత్రులు ఆదేశించినా**
**కొనుగోలు చేయడం లేదని రైతులు నిరసన**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలోని విప్పలమడక, సిరిపురం గ్రామాల్లో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రులు ప్రకటించిన అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా మండలం విప్పలమడక గ్రామంలో ధాన్యం రాశులు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి31 వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది చివరి తేది గడువు కంటే నాలుగు రోజులు ముందుగానే కొనుగోలు నిలుపుదల చేశారని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు ఆలస్యం కావడం వలన వరికోతలు జనవరి రెండో వారంలో కూడా జరిగాయని అన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్యపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ దృష్టికి రైతులు తీసుకొచ్చారు అని ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులను రెవెన్యూ మంత్రి ఆదేశించిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు. మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్‌లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంది, షేక్ జాని మియా, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్‌రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు రైతులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం చెరువు సిరులకు కల్పతరువు

**-నిండుకుండను తలపిస్తున్న చెరువు**
**-యాసంగి పంటలతో అన్నదాతల్లో ఆనందం**





**ప్రజాపక్షం/సుజాతనగర్:** జిల్లాలో అతిపెద్ద చెరువులలో సింగభూపాలెం చెరువు ప్రధానం. సుజాతనగర్ మండలంలోని మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న సింగభూపాలెం చెరువు మీద ఆధారపడి రైతులు, మత్స్యకారులు ఎంతోమంది ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. 1240 ఎకరాల విస్తీర్ణంలో శిఖం భూమి ఉండగా 2250 ఎకరాల ఆయకట్టుతో సాగు అవుతుంది. 520 సభ్యులతో మత్స్యకారులు చేపలు పెంపకం ద్వారా జీవనోపాధిని పొందుతున్నారు. ఈ ప్రాంత ప్రజలకు సింగభూపాలెం చెరువు సిరులకు కల్పతరువుగా మారింది. కుడి ఎడమ కాలువల ద్వారా అన్నదాతలకు పంట సాగు కోసం నీరు అందుతుంది. ఎడమ కాలువ దగ్గర 14 అడుగుల నీరు కుడి కాలువ ద్వారా 10:1/2అడుగులు ప్రస్తుతం నీటి మట్టం ఉంది. సుజాతనగర్, మంగపేట, సింగభూపాలెం, పాత అంజనాపురం, కొత్త అంజినాపురం గ్రామ పంచాయతీ గల గ్రామాల రైతులు చెరువు నీరు కుడి ఎడమ కాలువ ద్వారా నీరు ప్రవహిస్తుంది. భూగర్భ జలాలు పెరగడంతో బోర్ల సహాయంతో వరి, మొక్కజొన్న, మిర్చి పంటలతో పాటు టమాట, ఆకుకూరలు, కూరగాయలు పంటలను సాగు చేస్తున్నారు. యాసంగిలో సాగు చేయాలంటే కూలీల ఖర్చు పెరిగిన పెట్టుబడులతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువు నీటితో ఆధారపడి ఏడాది సుమారు 500 ఎకరాల యాసంగి పంటలను సాగు చేస్తున్నారు. ఇప్పటికే వరి మడులను ట్రాక్టర్లతో దమ్ములు చేయించి కూలీల సహాయంతో వరి నాట్లను జోరుగా వేస్తున్నారు. యాసంగి పంటలకు చివరి ఆయకట్టు రైతుకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

# తిరుమలాయపాలెంలో పురుషులకంటే మహిళ ఓటర్లే ఎక్కువ



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ శరవేగంగా ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో అధికారులు ఇటీవల చేపట్టిన కుటుంబ సమగ్ర కులగన సర్వేలో ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసింది ఈ నేపథ్యంలో ఓటర్ తుది జాబితా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్కే సిలార్ సాహెబ్ విడుదల చేశారు. మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు విడుదలైన మండలంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సమస్య ఆత్మక గ్రామాల్లో పార్టీ నాయకులు సమన్వయం పాటించి ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటికే జిల్లా ఉన్నత అధికారులు మండల సమస్య ఆత్మక గ్రామాలపై నిఘా ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో కొత్త ఓటర్లతో కలిపి మొత్తం 50.723 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 26.230 ఉండగా స్త్రీలు 26.088 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న వారు మండల వ్యాప్తంగా 678 కొత్త ఓట్లు చేరాయి మండలంలో పురుషుల కంటే మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు. మండల వ్యాప్తంగా 40 గ్రామ పంచాయతీలో 365 వార్డులు 365 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అన్ని పార్టీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్షరాల తోవ పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/ఖమ్మం :** అక్షరాల తోవ ఏడవ వార్షికోత్సవ వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈనెల తొమ్మిదిన జెడ్పి మీటింగ్ హాల్‌లో అక్షరాల తోవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నామ పురుషోత్తం తెలిపారు.ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు, బాల సాహిత్య అభివృద్ధి తదితర విషయాలపై చర్చించనున్నామన్నారు. కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కవితలను సేకరించి పుస్తకాన్ని విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంతి, శ్రీనివాస్, ఐవి రమణారావు, రాచమళ్ల ఉపేందర్, దాసరోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ మహాజన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కమ్మ మహాజన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం నామినేషన్ ప్రక్రియ చేపట్టగా ఒక్కో పదవికి ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. కమ్మ మహాజన సంఘం ఎన్నికల కోఆర్డినేషన్ సభ్యులు వారం రోజులుగా ఆశావాహులతో చర్చించి అందరి అభిప్రాయం మేరకు ఏకగ్రీవ అభిప్రాయానికి తీసుకు వచ్చారు. అధ్యక్షులుగా కొల్లు రఘు సత్యనారాయణ, ఉపాధ్యక్షురాలిగా కర్నాటి రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా చావా రాము, సహాయ కార్యదర్శిగా వజ్జా శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా తుళ్లూరి నిర్మల, కార్యనిర్వాహక సభ్యులుగా తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మోతుక్కూరి సత్యం, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, కో ఆప్షన్ సభ్యులుగా తాళ్లూరి మురళి కృష్ణ, బండి రవికుమార్ లు నామినేషన్ దాఖలు చేశారు.

# అక్రమ అరెస్టులు సరికాదు



**ప్రజాపక్షం/గుండాల :** బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చలో అసెంబ్లి కార్యక్రమానికి తరలి వెలుతున్న నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరికాదని ,రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుగా అరెస్టులు చేయిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఏ ఎన్నికలు వచ్చిన ప్రభజనం సృష్టిచడం ఖాయమని అన్నారుఉ. అరెస్టులకు భయపడేదే లేదని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో ఆ పార్టీ అధికార ప్రతినిది తిరుకొళ్ళూరి రాము, గడ్డం వీరన్న, నిట్టా రాములు, గంగాధరి ప్రమోద్ తదితరులు ఉన్నారు.

# ఖాళీ బిందెలతో నిరసన



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం కిష్టయ్య బంజర గ్రామంలో గత కొద్ది రోజులుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఖాళీ బిందెలతో రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు గ్రామానికి వెళ్లి నీటి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలను సముదాయించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులుపాల్గొన్నారు.

# మూడు రోజుల వ్యవధిలో భార్యాభర్తల మృతి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం లింగాల గ్రామంలో మూడు రోజుల వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మట్టూరు భద్రయ్య సిపిఎం పార్టీలో పలు పదవులను చేసి సర్పంచ్ సొసైటీలలో ఉండే సేవలందించారు. అదేవిధంగా ఆయన భార్య కూడా సీతారత్నం సర్పంచ్‌గా ఉండి, ప్రజలకు పలు సేవలను అందించి, ప్రజల మన్ననలు పొందారు. ఆమె సోమవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణంతో పలు గ్రామాల ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ప్రవీణ్‌కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



**ప్రజాపక్షం/వైరా:** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామం నివాసి మరుగుజ్జు పూర్ణకంటి ప్రవీణ్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన పూర్ణకంటి ప్రవీణ్ పూర్తి అంగవైకల్యంతో పుట్టడం వలన ఏ పని చేసుకోలేని స్థితిలో ఉన్నాడు. ప్రవీణ్ తండ్రి నిపోయాడు. తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి దయనీయ స్థితిలో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మార్పు స్వచ్ఛంద సంస్థను సంప్రదించగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, పూర్ణకంటి ప్రవీణ్ ఇంటికి వెళ్లి రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగపడుతుందని, మానవత్వంతో ధాతలు ముందుకు వచ్చి వికలాంగులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపగంటి రాంబాబు, పూర్ణకంటి పద్మ, పూర్ణకంటి కావ్య, పూర్ణకంటి లోకేష్, మందా కౌసల్య, పాపగంటి వాసు, బల్లెపోగు ధనలక్ష్మి , గుజ్జా పూర్ణ, చర్చి ఫాదర్ పూర్ణకంటి ఏసు, దాసు తదితరులు పాల్గొన్నారు.